# అగ్నిసాక్షి

## (బర్నింగ్ ప్రాబ్లమ్)



డా॥ వేదగిరి రాంబాబు

పరిశోధన

# అగ్నిసాక్షి

(బర్నింగ్ ప్రాబ్లమ్)

## డా॥ వేదగిరి రాంబాబు


శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్

బ్లాక్-6, ఫ్లాట్-10, హెచ్.ఐ.జి-1

బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500 044.

సెల్: 9391343916

www.telugukathanika.com

e-mail:vedagiri_rambabu@yahoo.com

**AGNISAKSHI**

by **Dr. Vedagiri Rambabu**


With the writer

| | | |
|---|---|---|
| I Edition | : | **October 2003** |
| II Edition | : | **October 2012** |
| Cover Design | : | **Balu** |
| Price | : | Rs. 75/- |
| DTP | : | **Manu Graphics**<br>1-8-185/2, Chikkadpally<br>Hyderabad - 500 020<br>Ph: 040-27633574 |
| Printed at | : | **Venu Graphics**<br>Nallakunta<br>Hyderabad |
| Published by | : | **Sri Vedagiri Communications**<br>HIG - I, Block-6, Flat 10<br>Baghlingampally<br>Hyderabad |
| Copies available at | : | **All branches of Visalandhra**<br>**Navodaya Book distributers**<br>Opp. Aaryasamaj, Koti, Hyderabad<br>**Navayuga Book House**<br>Koti, Hyderabad<br>**Sri Vedagiri Communications** |

# ముందుమాట

**రా**ష్ట్రంలో జైళ్లన్నీ తిరిగి, ఒక మనిషి నేరచరితుడు కావడానికి సమాజంలోని వివిధ ఆర్థిక, సామాజిక రాజకీయ కారణాలని విశ్లేషిస్తూ 'జైలుగోడల మధ్య' రాస్తున్నప్పుడు పెద్దాళ్లకంటే సమస్యలున్నాయి, చిన్న వాళ్లకు సమస్యలేమిటి? బాల నేరస్థులెందుకు తయారవుతున్నారో విశ్లేషించాలనే ఉద్దేశంతో 'పాపం... పసివాళ్లు!' కేస్ స్టడీస్ చేశాను.

పిల్లలు, పెద్దల నేరమయ జీవితాల్ని పరిశీలిస్తున్నప్పుడే ఏ పాపమూ ఎరుగని అబలలు అగ్నికి ఆహుతి అవుతున్నట్టు వస్తున్న వివిధ వార్తలు నన్ను కలిచివేసాయి. ఎందుకిలా జరుగుతోంది? అగ్నిసాక్షిగా వివాహమాడినవాళ్లే తమ భార్యల్ని అగ్నికి ఎందుకు ఆహుతి చేస్తున్నారు?

మనిషిని మనిషి మట్టుపెట్టే ఈ సంస్కృతి సమసిపోవాలంటే అందరికీ ఇతరుల గురించి అవగాహన ఉండాలి. ముఖ్యంగా 'పెళ్లి' అనే పవిత్రబంధం మీద! భార్యాభర్తల మధ్య . ఎక్కడో పుట్టి పెరిగి తమింటికి వచ్చిన పిల్లమీద ఇన్‌లాస్‌కి సరైన అవగాహన ఉండాలి. అప్పుడు వీళ్లమధ్య 'గాప్' కొంతయినా తగ్గి ఇలాంటి సంఘటనలు తగ్గుతాయనే ఉద్దేశంతో ఈ యధార్థగాధల్ని పేర్లు మార్చి అందించడం జరిగింది. ఇవి ఎవర్నీ కించపరచడానికి కాదని మనవి. దయచేసి వీటిని చదివి ఎవరైనా తమ ధోరణిని సక్రమమైన రీతిలోకి మరల్చుకుంటే ఈ శీర్షికకి సార్థకత, నా కృషికి ఫలితం లభించిందని ఆశిస్తున్నాను.

ధారావాహికంగా ఈ శీర్షికని 'ఆంధ్రభూమి' వారపత్రిక (1996)లో ప్రచురించిన సంపాదకవర్గానికి కృతజ్ఞతలు.

**–వేదగిరి రాంబాబు**

14–10–2003

# అంకితం

ఈ యధార్థగాధల్ని సేకరించడంలో నాకు సహకరించిన

అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్

**ఎ.బి.ప్రతాప్‌రెడ్డిగారి**

కృషికి ఈ చిరుగ్రంథం అంకితం.

**-వేదగిరి రాంబాబు**

14-10-2003

# ఈ ప్రశ్నలకు జవాబులు ఆలోచించండి!

**పం**చభూతాలలో భూమి, వాయువు, ఆకాశము, నీరు – ఒకదానితో మరొకటి కలిసి పంచీకృతమవుతున్నాయి. అగ్నిమాత్రం అపంచీకృతంగానే మిగిలిపోతోంది. మిగతా వాటన్నిటిలో ఒక దానితో మరొకటి కలిసి ఉండే అవకాశముంది. అగ్నిలో మరియేదైనా దగ్ధమైపోవాల్సిందే. అగ్నికి మిగతా వాటిని పరిశుద్ధపరిచే గుణముంది. కానీ, మానవుడు ఆ అగ్నినీ పంచీకృతపరిస్తున్నాడా? మట్టిలోంచి వచ్చిన ఈ దేహాలు ప్రాణం కోల్పోయిన తర్వాత అగ్నితో మండించి తిరిగి మట్టిలో కలిసిపోవడానికి బూడిద చేయడం పోయి, బతికుండగానే శరీరాల్ని మండింపచేస్తూ దానిని పంచీకృతపరుస్తున్నాడా!

అగ్ని –

అంటే ఏమిటో, కూడా తెలీని ఆది మానవుడు చెకుముకి రాళ్ల రాపిడివల్ల అనుకోకుండా పుట్టిన అగ్నిని చూసి ఆశ్చర్యపోయి ఊరుకోకుండా ఆ వెలుగులో ఎన్నో అద్భుతాల్ని చూశాడు, చేశాడు. తన మేధో పరిధిని విపరీతంగా పెంచుకున్నాడు.

ఎన్నో విషయాలు తెలిసిన నేటి నాగరికుడు అగ్నిని వంటకి, తన మనుగడ సాఫీగా సాగడానికి కాకుండా తన కక్షలు, కార్పణ్యాలు తీర్చుకోవడానికి ఉపయోగిస్తున్నాడు.

వాములు, ఇళ్లు, ఇతర ఆస్తుల్ని తగలెయ్యడానికే కాకుండా మనుష్యుల్ని నిలువునా తగలెయ్యడానికి కూడా నిప్పుని వాడుకుంటున్నాడు.

మానవత్వం మంటగలిసిపోయింది. ఒక వ్యక్తి అందరూ చూస్తుండగా అవతలి వ్యక్తి హాహాకారాలు చేస్తున్నా పట్టించుకోకుండా నిర్ధాక్షిణ్యంగా తగులబెట్టి బుగ్గి చేస్తున్నాడు – శత్రువునే కాదు, ఆత్మీయుల మధ్య అగ్ని సాక్షిగా వివాహమాడిన భార్యని  కూడా!

వాళ్లిద్దరూ ఒకటవడానికి సాక్షిగా నిలిచిన ఆ అగ్నే – ఆ భర్త తన భార్యని నిలువునా తగలేసి బూడిద చేస్తుంటే కూడా సాక్షిగా నిలుస్తోంది.

మూగగా తనని తనే మండించుకుంటోంది.

నాలుకలు చాచి ఆ అగ్ని కబళించేది ఆ అబల శరీరాన్ని కాదు - మానవత్వాన్ని.

ఆది మానవుడికి ఆధునిక నాగరికత అవగాహన లేకపోయినా మూర్తీభవించిన మానవత్వం ఉంది. నాగరికత ముసుగులో డబ్బే సర్వస్వంగా మానవత్వంతోపాటు మిగిలిన విలువలన్నింటినీ స్వార్థమే జీవితంగా సాగిపోతున్నాడేమోననిపిస్తుంది. నేటి మనిషి

ఎటు ?

మానవత్వం నుంచి దానవత్వం వైపు!

అగ్ని చాలా పవిత్రమైంది.

అన్నింటినీ తనలో జీర్ణం చేసుకోగలదు. ఆర్తనాదాలు చేసే అబలల్ని తన నాలుకలతో చప్పరించి అరాచకానికి దిగే రాక్షసుల్ని ఎందుకు వదిలేస్తోందో మరి?

ఏదో ఒక రోజు ఆ స్థితీ తప్పదనిపిస్తోంది.

అగ్నిసాక్షిగా అర్ధభాగంగా స్వీకరించిన స్త్రీని, ఆ అగ్నికే ఆహుతి చేసే ఆ దుర్మార్గుల్ని ఏ చట్టం పూర్తిగా శిక్షించగలదు?

వేద మంత్రోచ్చారణ మధ్య, ఆత్మీయుల సమక్షంలో ఏర్పడే వివాహబంధమే అగ్ని.

పెళ్ళిలో హోమంలో పెళ్ళికూతురు పేలాలు వేస్తుంది. పది అటు పది తమతోపాటు 21 తరాలకు సద్గతులు కలగాలని పెళ్ళికుమార్తె ఆ పేలాల్ని అగ్నిలో వేస్తుందన్నమాట.

సప్తపదిలో అగ్నిహోత్రం ఉత్తర ప్రక్కన ఓ తుండు పరచి దానిమీద ఏడు వక్కలు వుంచుతారు. పెళ్ళికుమార్తె కుడికాలు బొటనవేలు పట్టుకుని వాటిని ఒక్కొక్కదానిని తొక్కిస్తాడు భర్త.

మొదటి అడుగుతో భార్యకి భర్తమీద సర్వాధికారాలు ఇచ్చినట్టు, రెండో అడుగుతో బంధువులతో అనుబంధాన్ని కలిగిస్తాడు. మూడవ అడుగుతో తను చేసే అన్ని యజ్ఞ యాగాల ఫలంలో భార్యకి సగం చెందేటట్టు అధికారమిస్తాడు. కానీ అతని పాపంలో మాత్రం అమె కెటువంటి వాటా ఉండదు. నాలుగవ అడుగుతో తన కోపాలన్నింటిమీదా

భార్యకి హక్కు కలిగిస్తాడు. అయిదవ అడుగుతో తనకి చెందిన ఆస్తులమీద అధాకారమిస్తాడు. ఆరవ అడుగుతో 'కామక్రోధాది కోరికలన్నీ నీ ఇష్టప్రకారం' అని భర్త మాటిచ్చినట్టు! ఏడవ అడుగుతో ఆమెకి అతనిమీద ఏడుజన్మల సర్వాధికారాలు లభించినట్టు! ఆ సందర్భంలో చదివే వేదమంత్రాలూ ఈ విషయాల్ని స్పష్టంచేస్తాయి.

భార్య ఎడమచేయి చిటికెన వ్రేలుని తన కుడిచేతితో భర్త పట్టుకుని నడిపిస్తూ అగ్ని చుట్టూ మూడుసార్లు ప్రదిక్షిణం చేయిస్తాడు.

అతని చేతిలోంచి ఆమె ఎడమచేతి చిటికెన వ్రేలు ద్వారా సర్వశక్తులూ తనలోకి వచ్చినట్లు ఆనందంతో తబ్బిబ్బవుతుంది. అతను దర్పంగా ఆమెని ముందుకు నడిపించడానికి

వేదపండితులు మంత్రోచ్చారణతో వధూవరులిద్దరూ మంచైనా, చెడైనా సఖ్యతతో కలిసి చేస్తామని సంకల్పం చేయిస్తారు.

మహావిష్ణువు సాక్షిగా అతను సప్తపదిలో తనకి సర్వాధికారాలు ఇవ్వడం నిజమని ఆమె అడిగినట్టు అతను ఒప్పుకున్నట్లు సాక్షిగా నిలిచిన అగ్నిహోత్రుడు మహావిష్ణువుకి తెలియజేయడానికి అంగీకరించి వాళ్లని దీవిస్తాడన్నమాట.

అది కాగానే అరుంధతి నక్షత్రాన్ని చూపించి 'ఔపోసన' చేయిస్తారు. అగ్నిలో నెయ్యి, బియ్యం వేయిస్తారు. భర్త అక్కడ నుండి అగ్నిని తీసుకెళ్ళి ఇంట్లో వాడాలి. అప్పటినుండి నిత్యాగ్నిహోత్రం ఉండాలన్నమాట. ఆ అగ్ని ఆరేది భార్య చనిపోతేనో, ఎటైనా వెళ్ళిపోతేనో?

ధర్మపత్ని ఓ పురుషుడు ఒక్క స్త్రీనే స్వీకరించగలిగేది. రెండవసారి ఏ కారణాన్నైనా ఆమె ధర్మపత్ని కాదు భార్యే! అంటే భరించేదే అన్నమాట!

అగ్నిసాక్షిగా వివాహం చేసుకుని అగ్ని చుట్టూ ప్రదక్షిణాలు చేసి ప్రమాణాలు చేసి భార్యగా సర్వ అధికారాలిచ్చి రోజులు, నెలలు తిరగకముందే తన ప్రమాణాలనే కాదు అగ్నిసాక్షిగా ఆ ప్రమాణాలు చేసాడో ఆ ఆగ్నికి ఆహుతి చేస్తున్న వాళ్లని ఏం చేయాలి?

ఇది నేటి ఈ సభ్యసమాజం ముందున్న సవాల్!

ముందు తండ్రి కూతుర్ని అల్లుడికి అప్పగిస్తూ కన్యాదానం చేస్తూ అగ్నిసాక్షిగా నా కూతుర్ని నీకు దానం ఇస్తున్నాను. నువ్వు జాగ్రత్తగా చూసుకో, లేకపోతే నా

కూతుర్ని నేను వెనక్కి తీసుకుపోతాను" అంటాడు.

ఏ దానాన్నీ వెనక్కి తీసుకోలేం. కానీ కన్యాదానాన్ని మాత్రం తండ్రి వెనక్కి తీసుకోగలడు – శాస్త్రం ఘోషించే పరమసత్యం ఇది!

తండ్రి తన కూతరు సుఖం కోసం అప్పుచేసి మరీ అల్లుడికి కట్నం ఇస్తున్నాడు. గొంతెమ్మ కోరికలన్నీ తీరుస్తున్నాడు. అంతవరకూ అల్లారుముద్దుగా పెంచుకున్న కూతుర్ని అతడి చేతిలో పెట్టిన ఆ కన్న హృదయం తనది అనుకున్న మరి దేనిని అతనికి పెట్టడానికి వెనుకాడుతుంది?

ఆఖరికి ఆ తండ్రికి మిగిలేది కూతురి బూడిదే అయితే అంతకన్నా కడుపుకోత మరోటి ఉంటుందా? అంతకన్నా దురాగతం ఉటుందా?

పెళ్లి అంటే – ఆ వంకతో అవతలి వ్యక్తి నుండి వేలకి వేలు డబ్బు గుంజడానికి ఉపకరించేదేనా?

వేదమంత్రాల లాగానే ఆ బంధం గాలిలో కలిసిపోయేదేనా?

అందరిముందూ అర్ధాంగిగా స్వీకరించి అవతలికి వెళ్లగానే ఆమెని అగ్నికి ఆహుతి చేసే అతను భర్తా? కిరాతకుడా?

తల్లిదండ్రులులా కడుపులో దాచుకోవలసిన అత్తమామలూ ఈ దురాగతానికి దోహదం చేస్తుంటే ఆ ఆడకూతురు ఆ అరాచకాన్ని ఎవరికి చెప్పుకోవాలి?

ఆడపిల్లగా పుట్టడం కన్నా అడవిలో మానుగా పుట్టడమే మేలా?

అడవిలో మానుని తగలెయ్యకుండా కాపాడడానికి అటవీశాఖ వాళ్లున్నారు. మరి సభ్యసమాజంలో ఈ ఆడపిల్లల్ని తగలెయ్యకుండా కాపాడేవారే లేరా?

రక్షక శాఖనుండి ఈ అబలలకు ఎటువంటి రక్షణ లభిస్తోంది? పెద్దలు, ప్రభుత్వ రక్షణ ఉన్నా – ఇన్ని వరకట్న చావులు ఎలా జరుగుతున్నాయి?

ఇలాంటి వార్తలు చదవకుండా ఏ ఒక్కరోజైనా దినపత్రికల్ని చూడగలుగుతున్నామా?

భర్త బాధలకి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకునే భార్యలు, భర్తే నిలువునా తగులబెట్టిన భార్యలు, అయినవాళ్ళు కొందరూ అగ్నితోపాటు ప్రత్యక్ష సాక్షులైనా నిజం నిలువునా ఎందుకు నీరు కారిపోతుంది?

నిజం నీరు కారిపోయినప్పుడు మానవత్వం మంటగలవకుండా ఉంటుందా?

చెవులతో ఇలాంటి విషయాలు విని పత్రికలలో చదివి ఒక నిట్టూర్పు విడిచి ఊరుకోవడంతో మన బాధ్యత తీరినట్టేనా? 'అగ్నిసాక్షిగా' ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం వెదకడమే ఈ 'అగ్నిసాక్షి' ఆశ, ఆశయం!

ఆకాశానికెగిసేది అగ్ని.

దాని సాక్షిగా పాతాళంలోకి దిగజార్చే ఊబి ఈ వరకట్నపు చావులు.

ఈ ఊబిలోకి అబలల్ని, సాక్షాత్తూ తమ అర్ధాంగుల్ని నిర్ధాక్షిణ్యంగా తోసేసే ఆ మగ మహారాజుల్ని ఏం చేస్తే ఈ దురాగతాలు ఆగుతాయో మనందరం ఆలోచించాల్సిన సమయం. 'అగ్నిసాక్షిగా' ఇది బర్నింగ్ ప్రాబ్లమ్ కాదంటారా?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2145**

* * *

**Read other books of Dr. Vedagiri Rambabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+Vedagiri+Rambabu&id=814**